ChimataMusic.com

# పండగంటి ఎన్నెలంతా.. సందరయ్యా..

**చిత్రం: పంతులమ్మ (1977)**

**పాడినవారు: S P బాలు, P సుశీల**

**గీతరచయిత: వేటూరి**

**సంగీతం: రాజన్-నాగేంద్ర**

---

**పల్లవి:**

పండగంటి ఎన్నెలంతా.. సందరయ్యా..

దండగై పోయింది.. సందరయ్యా..

పండగంటి ఎన్నెలంతా.. సందరయ్యా..

దండగై పోయింది.. సందరయ్యా..

సందరయ్యా.. సందరయ్యా!!

**చరణం 1:**

సల్లగాలి పాట వుంది.. హాయ్ హాయ్ హాయ్ హాయ్

సంపంగి తోట ఉంది..

సల్లగాలి పాట వుంది.. సంపంగి తోట ఉంది..

ఆ ఎనక సాటు ఉందీ.. ఎనక సాటు మాట ఉంది!!

ఇన్నున్నా నా సెంత, సిన్నాది లేకుంటే!!

ఇన్నున్నా నా సెంత, సిన్నాది లేకుంటే!!

ఎన్నెలేమి సేసుకోను సందరయ్య??

ఈ ఏడి నేడ దాసుకోను సందరయ్యా??

పండగంటి ఎన్నెలంతా.. సందరయ్యా..

అబ్బ.. దండగై పోయింది.. సందరయ్యా..

సందరయ్యా.. సందరయ్యా..

## చరణం 2:

సన్నజాజి పందిరుంది.. హా హా హా హా

తొలిరోజు తొందరుంది..

సన్నజాజి పందిరుంది..తొలిరోజు తొందరుంది..

నోకైన వాడి సూపు నోకి నోకి సొదపెడుతుంది..

ఇన్నున్నా నా సెంత, సిన్నోడు లేకుంటే!!

ఇన్నున్నా నా సెంత, సిన్నోడు లేకుంటే!!

ఎన్నెలేమి సేసుకోను సందరయ్య??

ఈ వన్నెలేడ దాసుకోను సందరయ్య??

పండగంటి ఎన్నెలంతా.. సందరయ్యా..

దండగై పోయింది.. సందరయ్యా..

సందరయ్యా..హా.. సందరయ్యా..

## చరణం 3:

అర్ధరాతిరవుతున్నాది.. నిద్దరేమొ రాకున్నాది..

ఇద్దరుండి ఎవ్వరు లేనీ ముద్దు ముచ్చటౌతున్నాది..

సుక్కబంతి పూవుంది.. సక్కదనం పక్కేసింది..

సక్కిలిగిలి సంత కాడా జాతరేదొ చెలరేగింది..

ఇన్నున్నా నా సెంత, సిన్నోడు లేకుంటే!!

ఇన్నున్నా నా సెంత, సిన్నాది లేకుంటే!!

ఎన్నెలేమి సేసుకోను సందరయ్య??

నా ఏడి నేడ దాసుకోను సందరయ్యా??

పండగంటి ఎన్నెలంతా.. సందరయ్యా..

దండగై పోయింది.. సందరయ్యా..

సందరయ్యా.. సందరయ్యా..